సమస్యలు వాట్సాప్ ద్వారా తెలపండి

కలెక్టర్ వెట్రి సెల్వి

ప్రజాశక్తి - ఏలూరు

ప్రజలు తమ సమస్యలను 9491041188కు వాట్సాప్ ద్వారా తనకు తెలియజేయవచ్చునని జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి తెలిపారు. తమ పరిసరాల్లో తాము ఎదుర్కొంటున్న సమస్యలు, తమ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యలు, ప్రభుత్వ సేవలకు సంబంధించి ఏదైనా ఫిర్యాదు చేయదలిస్తే తన ఫోన్ నెంబర్‌కు నేరుగా వాట్సాప్ ద్వారా తెలియజేయాలని కోరారు.

ప్రత్యేక 'సహకారం'..!

సహకార సంఘాలకు ప్రత్యేక అధికారుల నియామకం

రెండు జిల్లాల్లో 281 సంఘాలు ప్రత్యేక పాలనలోకి

ఒక్కో అధికారి పర్యవేక్షణలో 4 నుంచి 5 సంఘాలు

రాజీనామాలు చేయని 44 సంఘాల కమిటీలు రద్దు..

ప్రత్యేక అధికారులకు బాధ్యతలు

సహకార సంఘాల ఎన్నికలు ఇప్పట్లో లేనట్టే?

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

సహకార సంఘాలకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అధికారుల నియామక బాధ్యతలను జిల్లా సహకార సంఘాల అధికారికి అప్పగించింది. దీంతో శుక్రవారం సాయంత్రానికి ప్రత్యేక అధికారుల నియామకం పూర్తయినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. 2013 జనవరిలో కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో సహకార సంఘాల ఎన్నికలు జరిగాయి. 2018 జనవరిలో వాటి కాలపరిమితి ముగిసింది. అప్పటి టిడిపి ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించకుండా 2019 జులై వరకూ పాలకవర్గాల పదవీకాలం పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 2019 ఏప్రిల్‌లో జరిగిన ఎన్నికల్లో టిడిపి ఓటమిపాలైంది. దీంతో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహిస్తుందని అంతా భావించారు. అయితే ఎన్నికలు నిర్వహించకుండా సహకార సంఘాలకు త్రిసభ్య కమిటీలను నియమించింది. ఒక ఛైర్మన్, ఇద్దరు కమిటీ సభ్యులుగా త్రిసభ్య కమిటీని నియమించి సహకార సంఘ బాధ్యతలు అప్పగించింది. ఆరు నెలలకోసారి పదవీకాలం పొడిగిస్తూ ఐదేళ్లు కాలయాపన చేసింది. ఇప్పటి వరకూ త్రిసభ్య కమిటీల ఆధ్వర్యంలోనే సహకార సంఘాలు పని చేస్తూ వచ్చాయి. విభజిత ఏలూరు జిల్లాలో మొత్తం 159 సహకార సంఘాలు ఉండగా, పశ్చిమగోదావరి జిల్లాలో 122 ఉన్నాయి. ఇటీవల జరిగిన ఎన్నికల్లో టిడిపి గెలుపొందింది. దీంతో వైసిపి ప్రభుత్వం నియమించిన త్రిసభ్య కమిటీ సభ్యులు స్వచ్ఛందంగానే రాజీనామాలు చేశారు. కొన్ని సంఘాలకు చెందిన కమిటీలు రాజీనామా చేయలేదు. రెండు జిల్లాల్లో మొత్తం 281 సంఘాలు ఉండగా 44 సంఘాలకు చెందిన కమిటీలు రాజీనామా చేయలేదు. ఇవి ఏలూరు జిల్లాలో 28, పశ్చిమలో 16 సంఘాలు ఉన్నాయి. రాజీనామా చేయని కమిటీలను రద్దు చేయడంతోపాటు అన్ని సంఘాలకు ప్రత్యేక అధికారులను నియమించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఏలూరు జిల్లాలో గతం నుంచి ఏడు సంఘాలు ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్నాయి. దీంతో మిగిలిన 152 సంఘాలకు ప్రత్యేక అధికారుల నియామకం జరిగింది. పశ్చిమగోదావరి జిల్లాలోని 122 సంఘాలకు అధికారుల నియామకం పూర్తయింది. సహకార సంఘాల అధికారుల్లోని రిజిస్ట్రార్ స్థాయి, సీనియర్ ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించారు. ప్రతి ప్రత్యేక అధికారికి నాలుగు నుంచి ఐదు సంఘాల వరకూ బాధ్యతలు అప్పగించారు. ప్రత్యేక అధికారులు 2024 డిసెంబర్ 20 వరకూ ఆరు నెలపాటు బాధ్యతలు నిర్వహించనున్నట్లు ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో పేర్కొంది. తర్వాత ఎన్నికలు నిర్వహించనున్నట్లు చెబుతున్నారు.

దాదాపు 20 రోజులుగా సహకార సంఘాల్లో నిలిచిన లావాదేవీలు

జులై నాలుగో తేదీన ఎన్నికల ఫలితాలు వచ్చాయి. ఆ తర్వాత సంఘాల త్రిసభ్య కమిటీలు రాజీనామా చేశాయి. జులై ఏడో తేదీకి ఏలూరు జిల్లాలో 28, పశ్చిమలో 16 సంఘాలకు మినహా మిగిలిన అన్ని సంఘాల కమిటీలు రాజీనామా చేసేశాయి. అప్పటి నుంచి ప్రభుత్వం ఎటువంటి ఆదేశాలూ రాలేదు. దీంతో సంఘం అధ్యక్షుడు, త్రిసభ్య కమిటీ ఛైర్మన్ లేకపోవడంతో రైతులకు రుణాలిచ్చే ప్రక్రియతోపాటు పలు పనులు సహకార సంఘాల్లో నిలిచిపోయాయి. సహకార సంఘాల పాలన స్తంభించడంతో రైతుల్లో తీవ్ర అలజడి నెలకొంది. ఖరీఫ్ సాగు ఆరంభం కావడంతో రుణాలు అందకపోవడం వంటి ప్రక్రియ రైతులను ఇబ్బందులకు గురిచేసింది. దీనిపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

'సహకారం'లో ఎన్నికలు జరిగేదెప్పుడో..?

ప్రజాస్వామ్యంలో ఎన్నికలు అత్యంత కీలకం. అన్ని వ్యవస్థలకూ సకాలంలో ఎన్నికలు నిర్వహిస్తేనే పాలన సజావుగా సాగుతోంది. ప్రభుత్వాలు మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయి. సహకార సంఘాలకు ఎన్నికలు జరిగి 11 ఏళ్లు పూర్తయిపోయింది. ఇప్పటి వరకూ మళ్లీ ఎన్నికల నిర్వహణ అనేది లేకుండాపోయింది. ప్రత్యేక అధికారులు, నామినేటెడ్ సభ్యులతో కాలక్షేపం చేస్తూ ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచారనే విమర్శలు విన్పించాయి. గ్రామాల్లో సహకార సంఘాలు రైతులకు ఎనలేని సేవలు అందిస్తున్నాయి. ఎన్నికలు జరిగితే ప్రతి సంఘానికి అధ్యక్షునితోపాటు మరో 11మంది సభ్యులు ఎన్నికవుతారు. వీరంతా రైతులకు దగ్గరగా ఉండటంతో పాలన సజావుగా సాగుతోంది. అలాంటి వ్యవస్థను పక్కదారి పట్టించడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

యుద్ధప్రాతిపదికన గట్లు పటిష్టపర్చాలి

కలెక్టర్ కె.వెట్రి సెల్వి

ప్రజాశక్తి - ఏలూరు

వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ వెట్రి సెల్వి

జిల్లాలో బలహీ నంగా ఉన్న నదులు, కాల్వలు, చెరువు గట్లను పరిశీలించి యుద్ధప్రాతిపదికన పటిష్టపర్చాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని గౌతమి సమావేశపు హాలులో శుక్రవారం ప్రకృతి వైపరీత్యాల సమయాల్లో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై ఆమె అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రి సెల్వి మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాల సీజన్లో తుఫాన్లు, వరదలు సంభవించే అవకాశం ఉన్న దృష్ట్యా నదులు, చెరువుల గట్లు తెగి నివాసిత ప్రాంతాలు ముంపునకు గురయ్యే అవకాశం ఉందన్నారు. బలహీనంగా ఉన్న గట్లను వెంటనే పటిష్టం చేయాలన్నారు. వరదల సమయంలో ముంపునకు గురయ్యే ప్రాంతాలను ముందుగానే గుర్తించి, ఆయా ప్రాంతాల్లోని ప్రజల రక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై ముందుగానే ప్రణాళిక రూపొందించుకోవాలని అధికారులను ఆదేశించారు. గోదావరికి భద్రాచలం, ధవళేశ్వరం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక వెలువడిన వెంటనే ప్రజలను ముఖ్యంగా గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, పునరావాస కేంద్రాల ఏర్పాటుకు సిద్ధం చేయాలన్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టాలు సంభవించకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తుఫాన్, వరద ప్రభావిత ప్రాంతాలకు ముఖ్యంగా గిరిజన మండలాలైన కుక్కునూరు, వేలేరుపాడు, పోలవరం మండలాల్లోని మారుమూల పల్లె ప్రాంతాలకు వరదల సమయంలో రాకపోకలకు ఇబ్బంది ఏర్పడుతుందని, నిత్యావసర సరుకులను ముందుగానే పంపించాలని ఆదేశించారు. సమావేశంలో ఐటిడిఎ పిఒ ఎం.సూర్యతేజ, డిఆర్ఒ డి.పుష్పమణి, ఆర్‌డిఒలు ఎన్ఎస్‌కె.ఖాజావలి, కె.అద్దయ్య, హౌసింగ్ పీడీ రవికుమార్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో పోలవరం పనుల పరిశీలన

పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులు, ఆర్అండ్ఆర్ ప్యాకేజీ పనులను క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలిస్తానని జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి చెప్పారు. స్థానిక కలెక్టరేట్‌లోని గౌతమి సమావేశ మందిరంలో శుక్రవారం ఐటిడిఎ పిఒ ఎం.సూర్యతేజ, ఇరిగేషన్, హౌసింగ్ తదితర శాఖల అధికారులు పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ వివరాలు, నిర్వాసితులకు అమలు చేస్తున్న ఆర్అండ్ఆర్ ప్యాకేజీ వివరాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పోలవరం ప్రాజెక్ట్‌లో నీటి నిల్వ సామర్థ్యం, స్పిల్‌వే, స్పిల్ ఛానల్, ఎగువ కాఫర్ డ్యామ్, దిగువ కాఫర్ డ్యామ్, డయాఫ్రమ్ వాల్ నిర్మాణ పనులు, డయాఫ్రమ్ వాల్ దెబ్బతిన్న ప్రాంతాలు తదితర వివరాలను ఇరిగేషన్ ఎస్ఇ వివరించారు. పోలవరం ప్రాజెక్ట్ కారణంగా ముంపునకు గురయ్యే గ్రామాల వివరాలు, నిర్వాసితులకు నిబంధనల ప్రకారం చెల్లించాల్సిన ఆర్అండ్ఆర్ ప్యాకేజీలో నష్టపరిహారంగా నగదు చెల్లింపు, పునరావాస కాలనీల నిర్మాణం, భూమికి భూమి, నిర్వాసితులకు ప్యాకేజీ చెల్లింపుల్లో ఫిర్యాదుల పరిష్కారం తదితర వివరాలను ఐటిడిఎ పిఒ ఎం.సూర్యతేజ కలెక్టర్‌కు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో పోలవరం ప్రాజెక్ట్‌ను సందర్శించి క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకుంటానని చెప్పారు.

మృత్యుతీగలు..!

విద్యుదాఘాతంతో పలువురు మృత్యువాత

ప్రజాశక్తి - నరసాపురం

అవగాహనా లోపం.. అజాగ్రత్త.. నిర్లక్ష్యం.. వెరసి నిండు ప్రాణాలు బలవుతున్నాయి. కరెంటు కాటుకు కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయి. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో వరుసగా చోటుచేసుకుంటున్న విద్యుత్ ప్రమాద మరణాలు అందరినీ ఆవేదనకు, ఆందోళనకు గురిచేస్తున్నాయి.

వర్షాకాలం వచ్చింది. వర్షాలు కురుస్తున్నాయి. అదే సమయంలో గాలుల తీవ్రత కూడా పెరిగింది. ఈ క్రమంలో విద్యుత్ ఉపకరణాల వినియోగంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సంబంధిత అధికారులు హెచ్చరిస్తున్నారు. అలాగే విద్యుత్ స్తంభాలు, తీగలకు దూరంగా ఉండాలని సూచిస్తున్నారు. బుధ, గురు, శుక్రవారాల్లో విద్యుత్ ప్రమాదాల్లో ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో ఆరుగురు మృత్యువాత పడటం గమనార్హం. బుధవారం నరసాపురం మండలంలోని కొప్పర్రులో విద్యుదాఘాతానికి ఓ చిరుద్యోగి ప్రాణాలు కోల్పోయాడు. గురువారం ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం ఈదరలో బట్టలు ఆరేస్తుండగా తల్లీ కొడుకు, పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం పట్టణంలో మోటారు స్విచ్చాన్ చేస్తుండగా భార్యాభర్తలు విద్యుదాఘాతానికి గురై మృతి చెందడం అందరినీ కలిచివేసింది. శుక్రవారం పెనుగొండ మండలం వడలిలో పొలానికి వెళ్లిన ఓ కౌలు రైతు తెగిన విద్యుత్ తీగపై చూసుకోకుండా కాలువేయడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనలో విద్యుత్ శాఖ నిర్లక్ష్యానికి తోడు జనం అప్రమత్తంగా లేకపోవడం కూడా ప్రమాదాలకు కారణమని స్పష్టమవుతోంది.

ఆగిరిపల్లి మండలం ఈదరలో విద్యుదాఘాతంతో మృతి చెందిన తల్లీ కొడుకు (ఫైల్‌ఫొటో)

2022-23లో 60 ప్రమాదాలు జరగ్గా 45 మంది, 2023-24లో 58 ఘటనల్లో 49 మంది ప్రాణాలు కోల్పోయారు. 2024-25లో ఇప్పటికే 49 విద్యుత్ ప్రమాదాలు జరగ్గా 25 మంది ప్రాణాలొదిలారు. ఇలా చాలాచోట్ల కరెంట్ షాక్‌తో జనం మృత్యువాత పడుతున్నారు.

ఈ జాగ్రత్తలు తప్పనిసరి..

1.వర్షాలు కురిసేటప్పుడు స్టే వైర్, విద్యుత్ లైన్ల కింద, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద నిల్చోరాదు. వీలైనంత వరకు విద్యుత్ వైర్లకు, స్టే వైర్లకు, ట్రాన్స్‌ఫార్మర్లకు, ఇతర విద్యుత్ పరికరాలకు దూరంగా ఉండాలి. పశువులను, పెంపుడు జంతువులను కూడా విద్యుత్ పరికరాల నుంచి దూరంగా ఉంచాలి.

2.ఎక్కడైనా రోడ్డు మీద, నీటిలోగాని విద్యుత్ తీగ పడి ఉంటే ఆ తీగను తొక్కడం గాని, వాటి మీద నుంచి వాహనాలు నడపడంగాని చేయరాదు. ఒకవేళ ఎక్కడైనా తీగ తెగిపడ్డట్టు ఉంటే వెంటనే సమీప విద్యుత్ సిబ్బందికి సమాచారం ఇవ్వాలి.

3.విద్యుత్ స్తంభాలను, స్టే వైర్లను తాకరాదు. ఒకవేళ ఎవరైనా తాకి విద్యుత్ షాక్ బారిన పడితే వారిని రక్షించడానికి విద్యుత్ ప్రవాహకాలైన లోహపు రాడ్లను ఉపయోగించకుండా చెక్క లేదా ప్లాస్టిక్‌తో చేసిన పైపులను మాత్రమే వాడాలి.

4.చెట్ల కొమ్మలపై, వాహనాలపై, ఇతర భవనాలపై తెగిపడ్డ తీగలు ఉన్నట్లయితే వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలి.

5.భారీ గాలులు, వర్షం పడేటప్పుడు విద్యుత్ సరఫరాలో హెచ్చు తగ్గులు ఉంటే విద్యుత్ పరికరాలను ఆఫ్ చేసి వెంటనే కంట్రోల్ రూమ్‌కు తెలియజేయాలి.

6.విద్యుత్ అంతరాయం ఫిర్యాదుల నమోదు కోసం కంట్రోల్ రూమ్‌ను సంప్రదించే వినియోగదారులు తమ బిల్లుపై ముద్రితమైన టోల్ ఫ్రీ నెంబర్‌ను సిద్ధంగా ఉంచుకోవాలి.

7.లోతట్టు ప్రాంతాలు, ముంపునకు అవకాశమున్న ప్రాంతాల్లో నివసించే వినియోగదారులు నీటి ప్రవాహం అధికంగా ఉన్నప్పుడు వెంటనే విద్యుత్ సిబ్బందికి తెలియజేయాలి.

8.ట్రాన్స్‌ఫార్మర్ వద్ద శబ్దం వస్తే వెంటనే అధికారులకు సమాచారం అందించాలి.

9.తడి చేతులతో స్విచ్‌లను, ప్లగ్‌లను తాకరాదు. కచ్చితంగా చెప్పులు ధరించి విద్యుత్ పరికరాలను తాకాలి.

స్వీయ అప్రమత్తతే కీలకం..

బళ్ల సురేష్‌కుమార్, విద్యుత్ శాఖ డిఇ

వర్షాలు కురిసే టప్పుడే కాదు.. సాధారణ సమయాల్లోనూ విద్యుత్ ఉపకరణాలు వాడేటప్పుడు స్వీయ అప్రమత్తత చాలా కీలకం. బహిరంగ ప్రదేశాల్లోనూ విద్యుత్ స్తంభాలు, తీగలకు దూరంగా ఉండాలి. అప్పుడే విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా ఉంటాం. విద్యుత్ విషయంలో కచ్చితంగా స్వీయ నియంత్రణ తప్పనిసరి.

అల్లూరి త్యాగనిరతిని అలవర్చుకోవాలి

మాజీ ఎంఎల్‌సి రాము సూర్యారావు

127వ జయంతి నేపథ్యంలో 127 సంఘాల ఆధ్వర్యాన వారోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి - ఏలూరు



మాట్లాడుతున్న రాము సూర్యారావు

స్వాతంత్ర సమర యోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు త్యాగాన్ని అందరూ అలవర్చుకోవాలని మాజీ ఎంఎల్‌సి రాము సూర్యారావు అన్నారు. జులై 4న అల్లూరి సీతారామరాజు 127వ జయంతిని పురస్కరించుకుని 127 సంఘాలు చేపట్టిన వారోత్సవం శుక్రవారం ప్రారంభమైంది. సత్రంపాడులోని సిద్ధార్థ విద్యాలయంలో వారోత్సవ కార్యక్రమాన్ని రాము సూర్యారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సిద్ధార్థ విద్యాలయం ప్రిన్సిపల్ పిఎస్ఆర్.కుమార్ అధ్యక్షత వహించారు. ఎవిఆర్ విజ్ఞాన కేంద్రం కార్యదర్శి గుడిపాటి నరసింహారావు, సర్ సిఆర్ఆర్ విద్యాసంస్థల పూర్వ విద్యార్థుల సంఘ నాయకులు పి.ఆంజనేయులు, నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఉమెన్స్ జిల్లా కార్యదర్శి ఎం.యామిని తదితరులు పాల్గొన్నారు. సత్రంపాడు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో హెడ్మాస్టర్ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సూర్యారావు మాట్లాడుతూ వందేళ్ల క్రితం మరణించిన అల్లూరి సీతారామరాజు ధైర్యంతో త్యాగనిరతితో విద్యార్థులు కష్టపడి చదవాలన్నారు. ప్రతిఒక్కరూ సమాజాన్ని పరిశీలించాలని కోరారు. ఎవిఆర్ విజ్ఞాన కేంద్రం కార్యదర్శి గుడిపాటి నరసింహారావు మాట్లాడుతూ ఏలూరు పరిసర ప్రాంతాల్లో స్కూల్స్, కాలేజీలు, అపార్టుమెంట్లు, వాకర్స్ గ్రౌండ్లు, స్టడీ సెంటర్లలో శుక్రవారం నుండి నాలుగో తేదీ వరకు అల్లూరి సీతారామరాజు జీవితంపై డ్రాయింగ్ పోటీలు, ఏకపాత్రాభినయం పోటీలు, వేషధారణ పోటీలు, లఘు నాటిక, ఉపన్యాసం పోటీలు ఏర్పాటు చేస్తున్నామని, విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు. జులై 3, 4 తేదీల్లో స్కూల్స్, కాలేజీల్లో సభలు జరుగుతాయని, 127కు పైగా సంఘాలకు సంబంధించిన పెద్దలు ఆయా సభల్లో అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. వారోత్సవ ప్రారంభ కార్యక్రమంలో శుక్రవారం సత్రంపాడు జిల్లా పరిషత్ హైస్కూల్ సెయింట్ థెరిస్సా గర్ల్స్ హైస్కూల్, సిఆర్ఆర్ పాలిటెక్నిక్ కళాశాలల్లో వారోత్సవ ప్రారంభ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాల్లో శ్రీనివాసరావు, డిజె.సాల్మన్‌రాజు, శ్రీదేవి, నాగమణి, శాంతమ్మ, శేష కుమారి, శ్రీనివాస డాంగే, బి.అలేఖ్య, పి.దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. సిఆర్ఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులకు అల్లూరి సీతారామరాజు జీవితం, మన్య విప్లవంపై డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు.

ఏలూరు నగరంలోని సమస్యలు పరిష్కరించాలి

ఎంఎల్ఎ బడేటి చంటిని కలిసిన సిపిఎం బృందం

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో పేదలు నివసిస్తున్న మురికి వాడలలో ప్రజా సమస్యలు పరిష్కరించాలని సిపిఎం నగర కార్యదర్శి కిషోర్ కోరారు. శుక్రవారం ఏలూరు ఎంఎల్ఎ బడేటి రాధాకృష్ణయ్యను సిపిఎం నగర కమిటీ నాయకత్వం ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయంలో కలిశారు. ముందుగా ఆయనను సిపిఎం ప్రతినిధి బృందం అభినందించింది. అనంతరం ఎంఎల్ఎతో వారు మాట్లాడుతూ ఏలూరులో ప్రజలెదుర్కొంటున్న వివిధ ప్రజా సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి కిషోర్ మాట్లాడుతూ ప్రధానంగా కార్పొరేషన్‌లో కలిసిన ఏడు విలీన గ్రామాల్లోని ప్రజల సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఆ గ్రామాల్లోని ప్రజల తాగునీరుకు గోదావరి జలాలను అందించాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురైన టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు వెంటనే స్వాధీనం చేయాలని కోరారు. పాత ఇందిరమ్మ కాలనీలు జగనన్న కాలనీలలో ప్రజల సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. ఏలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు భవనాలు నిర్మించాలని, ప్రభుత్వ మెడికల్ కాలేజీ పేరుతో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సేవలు రద్దు కావడంతో ఏలూరు జిల్లా ప్రజలకు సత్వర వైద్యం అందటం లేదని, మెడికల్ కాలేజీ పూర్తిగా రూపుదిద్దుకోలేదని, ఈ నేపథ్యంలో ఏలూరులో ఏరియా ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని తెలిపారు. శనివారపు పేట కాజ్వే వంతెన నిర్మించాలన్నారు. నగరంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని కోరారు. పవర్ పేటలోని లో బ్రిడ్జి నందు వాటర్ రాకుండా శాశ్వత పరిష్కారం చేయాలని, కుమ్మరి రేవు, సుందరయ్య కాలనీ, అన్నే నగర్, అల్లూరి సీతారామరాజు కాలనీ తదితర ప్రాంతాల్లో ఇళ్ల పట్టాలు, మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. ఏలూరులో వేలాది మందికి ఉపాధి కల్పించే రెండు జూట్ మిల్లులు మూతపడిన నేపథ్యంలో కొత్తూరు జ్యూట్ మిల్లును ప్రభుత్వమే బాధ్యత తీసుకుని నడిపించేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఏలూరు చుట్టు పక్కల పరిసర ప్రాంతాల్లో ప్రజలకు ఏదైనా ఉపాధి కల్పించే విధంగా వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు వంటివి రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి ఏర్పాటుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఏలూరులో కుక్కలు, పందులు, దోమల బెడదను అరికట్టాలని కోరారు. పారిశుద్ధ్య నిర్వహణ మెరుగుపరచాలని విజ్ఞప్తి చేశారు. రాత్రి సమయాల్లో నేషనల్ హైవే మీదుగా వెళ్లే ఆర్‌టిసి బస్సులను ఏలూరు ఊరు లోపల నుంచి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సుబ్బమ్మ దేవి హై స్కూల్ గ్రౌండ్ స్థలాన్ని స్కూలు పిల్లలకు స్వాధీన పరచాలన్నారు. పలు ప్రజా సమస్యలను సిపిఎం బృందం ఎంఎల్ఎ దృష్టికి తీసుకెళ్లారు. సిపిఎం తెలిపిన ప్రజా సమస్యలపై సావధానంగా విన్న ఎంఎల్ఎ మాట్లాడుతూ ఏలూరులోని ప్రజా సమస్యలపై ఇప్పటికే తాను అధ్యయనం చేశానని, ఒక ప్రాధాన్యత క్రమంలో ఒక్కొక్క సమస్యను తన పరిపాలనా కాలంలో పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్తానని హామీ ఇచ్చారు. ఎంఎల్ఎతో జరిగిన చర్చల్లో సిపిఎం నగర నాయకులు వి.సాయిబాబు, జి.రవి కిషోర్, కె.రామాంజనేయులు, బి.జగన్నాధర రావు, వివిఎన్.ప్రసాద్, ఎం.అరుణకుమారి, సిహెచ్.రాజ్యలక్ష్మి, జి.శారద పాల్గొన్నారు.

బస్టాండ్‌లో వసతులపై ఎంఎల్ఎ అసంతృప్తి

ప్రయాణికుల ఇబ్బందులపై ఆరా

ప్రజాశక్తి - చింతలపూడి

బస్టాండ్‌లోని వసతులపై ఎంఎల్ఎ రోషన్‌కుమార్ అసంతృప్తి వ్యక్తం చేశారు. చింతలపూడి పట్టణంలోని చింతలపూడి బస్టాండ్ ఆవరణాన్ని ఆయన శుక్రవారం పరిశీలించారు. బస్టాండ్ వసతులు, మరుగుదొడ్ల నిర్వహణ ఎలా ఉందని ప్రయాణికులను అడిగి తెలుసుకున్నారు. డ్రెయినేజీ వసతి సరిగాలేక వర్షాకాలంలో బస్టాండ్ ముంపునకు గురౌతుందని, నివాస ప్రాంతాల్లో వర్షపు నీరు ప్రవహించడానికి దారిలేక బస్టాండ్‌లో చేరుతుందన్నారు. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఆ ప్రాంతాన్ని పరిశీలించి నివారణకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాత్రి 8:30 నిమిషాలకు ఆర్ అండ్ బి, మున్సిపల్ శాఖ అధికారులు దీనిపై వివరణ ఇవ్వాలని ఎంఎల్ఎ ఆదేశించారు.



ఆర్అండ్‌బి అధికారులతో ఫోన్‌లో మాట్లాడుతున్న ఎంఎల్ఎ

పేరుకే కార్పొరేషన్.. పాలనాస్థాయి మున్సిపాల్టీ

ఏలూరు నగరంపై ఎంఎల్ఎ బడేటి చంటి

ఏలూరు సిటీ:ఏలూరు పేరుకే కార్పొరేషన్ అని, పాలనా స్థాయి మున్సిపాల్టీకే పరిమితమైపోయిందని ఏలూరు ఎంఎల్ఎ బడేటి చంటి అన్నారు. అవినీతి రూపంలో కూరుకుపోయిన ఏలూరు కార్పొరేషన్‌ను సమూల ప్రక్షాళన చేసేందుకు శ్రీకారం చుట్టిన ఆయన పూర్తిస్థాయి చర్యలపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా మంగళగిరిలో రాష్ట్ర మున్సిపల్ శాఖా మంత్రి పి.నారాయణను కలిసి ఏలూరు కార్పొరేషన్ వ్యవహారంలో పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. పేరుకే ఏలూరు కార్పొరేషన్ అని, స్థాయి మున్సిపాలిటీకే పరిమితమైందని వెల్లడించారు. ఇందుకు పలు ఉదాహరణలను మంత్రి నారాయణకు ఎంఎల్ఎ చంటి వివరించారు. దీనికి కారణాలపై సమగ్ర విచారణ చేసిన అనంతరం కార్పొరేషన్‌లో పలు కీలక పోస్టుల అవసరాలను గుర్తించామన్నారు. ఆ దిశగా పలు పోస్టులను భర్తీ చేయాలని కోరారు. అభివృద్ధిలో ఏలూరు నగరం అగ్రభాగాన నిలవాలంటే సమూల ప్రక్షాళన అవసరమని, అందుకు సిద్ధంగా ఉన్నామని, రాష్ట్రంలోని ప్రధాన నగరాలతో అభివృద్ధిలో ఏలూరు నగరం పోటీపడేందుకు సహకారం అందించాలని ఎంఎల్ఎ చంటి మంత్రి నారాయణను కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి నారాయణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

పీజీ సెట్‌లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

స్థానిక ఏలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఆంధ్ర విశ్వవిద్యాలయం నిర్వహించిన పీజీ సెట్-2024లో వివిధ సబ్జెక్టుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గుత్తా గిరిబాబు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఎంకాం విభాగంలో ఎస్.శ్యామ్ నాగ అచ్యుత్ 49వ ర్యాంకు, ఎంఎస్‌సి జువాలజీ విభాగంలో కె.నవీన్ కుమార్, పి.దుర్గాప్రసాద్, పి.దుర్గా భాను గాయత్రి, బి.స్మితా బ్లెస్సీ, కె.స్వాతి, టి.శిరీష వరుసగా 68, 260, 455, 500, 627, 747 ర్యాంకులు సాధించారని తెలిపారు. ఎంఎ ఎకనామిక్స్‌లో కె.రమ్యకృష్ణ 159వ ర్యాంకు, ఇంగ్లీషులో ఎం.అనూజ 119 ర్యాంకు సాధించారని ప్రిన్సిపల్ తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్, వివిధ విభాగాల అధ్యాపకులు డాక్టర్ ఎం.విజయ్‌కుమార్, వి.వెంకట్రావు, డాక్టర్ ఎం.రాంబాబు, ఎస్.సుస్వలత, ఎన్.కరుణ లతలను, విద్యార్థులను అభినందించారు.

ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు-2024

ఎంట్రీలకు ఆహ్వానం

ప్రియమైన మిత్రులారా!

ప్రజాశక్తి దిన పత్రిక వ్యవస్థాపక సంపాదకులు మోటూరు హనుమంతరావు స్మృత్యర్థం పాత్రికేయ రంగంలో ఉత్తమ కృషి చేసిన జర్నలిస్టులను సత్కరించేందుకు ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డును నెలకొల్పి రెండు దశాబ్దాలు దాటింది. కోవిడ్ కాలం మినహా ప్రతి యేటా క్రమం తప్పకుండా ఈ పురస్కారాన్ని ప్రజాశక్తి సాహితీ సంస్థ అందజేస్తూ వస్తున్నది. 2024 సంవత్సరానికి ఉత్తమ జర్నలిస్టు అవార్డు కోసం ఎంట్రీలను ఆహ్వానిస్తున్నది. సీనియర్ పాత్రికేయులు తెలకపల్లి రవి అధ్యక్షతన నాగార్జున యూనివర్సిటీ జర్నలిజం విభాగం అధిపతి ప్రొఫెసర్ జి అనిత, సీనియర్ జర్నలిస్టు నల్లి ధర్మారావుతో కూడిన త్రిసభ్య కమిటీ ఈ ఏడాది అవార్డు కోసం ఏదేని అంశంపై మానవాసక్తికర వార్తా కథనాలను ఎంట్రీలుగా ఆహ్వానించాలని నిర్ణయించింది. 2023 మే 1నుంచి 2024 జూన్ 18వ తేదీ వరకు తెలుగు దిన పత్రికల్లో ప్రచురితమైన మానవాసక్తికర కథనాలను మాత్రమే పంపాలి. ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన జర్నలిస్టులు ఎంట్రీలు పంపవచ్చు. ఎంట్రీతోపాటు ఇది నా సొంత రచన, ఎవరినీ అనుకరించినది కాదు అని స్వీయ ధ్రువీకరణ పత్రం జతచేసి పంపాలి. ఒక వ్యక్తి రెండు కథనాలకు మించి పంపకూడదు. తమ దృష్టికి వచ్చిన ఇతరుల కథనాలను ఎవరైనా సూచించవచ్చు కూడా. ప్రజాశక్తి సంస్థ జర్నలిస్టులు ఈ విభాగంలో పంపనవసరం లేదు. ఎంట్రీలు 2024 జులై 18 నాటికల్లా మాకు అందేట్లు చూడాలి. కవర్‌పై 'ఎం హెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు-2024 కోసం' అని స్పష్టంగా పేర్కొనాలి. ఇ-మెయిల్ ద్వారా కూడా పంపవచ్చు. అవార్డు విజేతకు 2024 ఆగస్టులో జరిగే ఎంహెచ్ స్మారకోపన్యాస సభలో జ్ఞాపిక, రూ.10 వేలు నగదు ఇచ్చి సముచిత రీతిలో సత్కరించడం జరుగుతుంది.

ఎంట్రీలు పంపాల్సిన చిరునామా

ప్రజాశక్తి సాహితీ సంస్థ,
ప్రజాశక్తి భవనం, అమరారెడ్డి కాలనీ,
తాడేపల్లి, గుంటూరు జిల్లా,
పిన్‌కోడ్-522501, ఇ మెయిల్
అడ్రస్: psmhaward@gmail.com

కార్యదర్శి

(ఎంవిఎస్ శర్మ)
ప్రజాశక్తి సాహితీ సంస్థ

యువత అభివృద్ధి చెందాలి: ఎంఎల్ఎ

చింతలపూడి: చిరు వ్యాపారాలతో యువత అభివృద్ధి చెందాలని చింతలపూడి ఎంఎల్ఎ సొంగా రోషన్ కుమార్ అన్నారు. మండలంలోని యర్రగుంటపల్లి గ్రామంలో ఫ్రెండ్లీ ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌ను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకున్న యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా చిరు వ్యాపారాలతో కుటుంబానికి తోడుగా ఉండాలన్నారు. కరోనా కష్టకాలంలో చిరు వ్యాపారులకు ఎంతో మందికి మిషన్ హోప్ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఆర్థిక సాయం చేశామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి భాస్కరరావు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన తప్పనిసరి

ఆగిరిపల్లి: సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించుకోవడంతో పాటు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని హోమియో వైద్యశాల వైద్యాధికారిణి డి.రజిత అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చొప్పరమెట్ల, తాడేపల్లి, గొల్లగూడెం గ్రామాల్లో హోమియో వైద్య శిబిరం ఏర్పాటు చేసి, గ్రామస్తులకు సీజనల్ వ్యాధుల ప్రబలకుండా హోమియో మందులను పంపిణీ చేశారు.

'బొమ్మి రంగారావు ఆశయ సాధనకు కృషి చేయాలి'

ఏలూరు అర్బన్: ప్రముఖ అభ్యుదయ వాది, వామపక్ష అభిమాని కీర్తిశేషులు బొమ్మి రంగారావు ఆశయాలను ఆదర్శంగా తీసుకొని కొత్తపేటలో ప్రజా సమస్యల పరిష్కారానికి, బొమ్మి రంగారావు స్మారక గ్రంథాలయ అభివృద్ధికి పార్టీ శ్రేణులు కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. స్థానిక కొత్తపేటలో శుక్రవారం ఉదయం ఎఐవైఎఫ్ నిర్వహిస్తున్న బొమ్మి రంగారావు స్మారక గ్రంథాలయం వద్ద బొమ్మి రంగారావు 29వ వర్ధంతి కార్యక్రమాలు రంగారావు స్మారక ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. బొమ్మి రంగారావు కుటుంబ సభ్యులు గ్రంథాలయ నిర్వహణకు అందిస్తున్న సహాయాన్ని కొనియాడారు.

షార్ట్ సర్క్యూట్‌తో కారులో మంటలు

తప్పిన పెను ప్రమాదం

ద్వారకాతిరుమల: ద్వారకా తిరుమల ఆంధ్ర బ్యాంక్ సెంటర్‌లో కారులో షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి. వివరాల ప్రకారం భీమవరం వాస్తవ్యులు శివారపు చెల్లారావు కుటుంబ సమేతంగా వెంకటేశ్వర స్వామి దర్శనార్థం చిన తిరుపతి వచ్చారు. ఆంధ్ర బ్యాంక్ సెంటర్‌కి వచ్చేసరికి మారుతీ 800 కారులో నుంచి అకస్మాత్తుగా మంటలు దట్టమైన పొగతో ఎగిసిపడ్డాయి. వెంటనే అప్రమత్తమై వారు కారులోంచి బయటకు వెళ్లిపోయారు. స్థానికులు వెంటనే స్పందించి మంటలను ఆర్పడంతో ఎటువంటి ప్రమాదం జరగకుండా నివారించారు.

పెన్షన్లు ఇంటి వద్దే అందించాలి

ఉంగుటూరు: వచ్చే నెల 1వ తేదీ నుంచి ప్రభుత్వం పెంచిన సామాజిక పెన్షన్లను ఇంటివద్దె లబ్ధిదారులకు నేరుగా అందించాలని ఉంగుటూరు ఎంపిడిఒ శాస్త్రి అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో మండలంలోని వెల్ఫేర్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఉంగుటూరు మండలంలోని 25 గ్రామ సచివాలయాల్లో 11,695 మంది పెన్షన్ దారులు ఉన్నారు. వారందరికీ పింఛన్లు పంపిణీ చేసేందుకు సచివాలయ సిబ్బంది 211 మంది ఉన్నారని తెలిపారు.

జంగారెడ్డిగూడెం టౌన్: మండలంలోని లబ్ధిదారులకు వచ్చేనెల 1వ తేదీన పెన్షన్‌ను ఇంటివద్దనే అందజేయడం జరుగుతుందని ఎంపిడిఒ కె.విజయ ప్రసాద్ తెలిపారు. దూర ప్రాంతాల్లో ఉన్నటువంటి పెన్షన్ దారులు ఒకటవ తేదీ నాటికి వారి వారి ఇళ్లకు చేరుకోవాలని, పెన్షన్ దారులు అందరు సహకరించాలన్నారు.
ఆగిరిపల్లి: ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్‌లను వచ్చేనెల 1వ తేదీన ఉదయం 6 గంటల నుంచి ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేయడం జరుగుతుందని ఎంపిడిఒ పి.శామ్యూల్ ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని 9,815 పెన్షన్లకు సంబంధించి రూ.6,56,28,000లను ప్రతి ఒక్కరికి రూ.4 వేలు, ఎరియర్స్ రూ.3 వేలు కలిపి మొత్తం రూ.7 వేలు అందజేయడం జరుగుతుందన్నారు.

కైకరంలో 'బడికి పోదాం' ర్యాలీ

ఉంగుటూరు: మండలంలోని కైక రం జెడ్‌పి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ప్రసా దరావు ఆధ్వర్యంలో 'బడికి పోదాం పద' ర్యాలీ చేపట్టారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు 'బడికి పోదాం పదా' అంటూ నినాదాలు చేశారు. గ్రామంలో బడి మానేసిన పలువురు పిల్లలను కౌన్సెలింగ్ ఇచ్చి బడిలో చేర్పించారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పలు సమస్యలపై సమీక్ష

బుట్టాయగూడెం : బుట్టాయిగూడెంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల పరిషత్ అధ్యక్షులు కారం శాంతి అధ్యక్షత వహించారు. మండలంలోని పలు సమస్యలపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిడిఒ ప్రవీణ్, తహశీల్దార్ వెంకటేశ్వర్లు, సర్పంచులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

మండవల్లి: విద్యతోనే ఉన్నత శిఖరాలకు చేరుకోవడం సాధ్యపడుతుందని భైరవపట్నం ప్రముఖులు సజ్జ సురేష్ బాబు(బాబి) స్పష్టం చేశారు. మండలంలోని మూలపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చలసాని కోటేశ్వరరావు(కోటయ్య) ఆర్థిక సాయంతో నిర్వహించిన నోట్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండి విద్యను అభ్యసించాలని తెలిపారు.

కళాశాలకు పరికరాల బహూకరణ

జంగారెడ్డిగూడెం టౌన్ : ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు సుందర్ అసోసియేట్స్ బాదం సుందర్ రావు కాకినాడ వారు పరికరాలను బహూకరించారు. ఈ క్రింది సర్వేయింగ్ పరికరాలను సుమారు రూ.50 వేల విలువగల పరికరాలు అందజేశారు. అవి.. వెర్నియర్ దియేదలెట్స్-2, అల్యూమినియం పోల్డింగే ట్యాప్-స్టాప్-2, అల్యూమినియం ట్రేపాడ్-2 ఈ పరికరాలు సివిల్ ఇంజనీరింగ్ ఉపాధ్యాయుడు వేంకటేశ్వరరావు విజప్తి మేరకు బాదం సుందర్ రావు బహూకరించారు.

అనారోగ్య బాధితుడికి ఎంఎల్ఎ భరోసా

ఏలూరు టౌన్: దెందులూరు మండలం కొవ్వలి గ్రామానికి చెందిన గొరిపర్తి కృష్ణ కుమారి కుమారుడు గొరిపర్తి గోపి(22)కి ఇటీవల ఆహారం తీసుకునే విషయంలో అనారోగ్య సమస్య ఏర్పడడంతో ఎంఎల్ఎ చింతమనేనికి తమ గోడు వెల్లబుచ్చుకున్నారు. తక్షణమే గోపికి మెరుగైన చికిత్స అందేలా చూడాలని ఎంఎల్ఎ వారికి భరోసా ఇచ్చారు.

మానవత సంస్థ అధ్యక్షుడుగా రంగరాజు

ఉంగుటూరు: సమాజ సేవతోనే మనిషికి తృప్తి ఉంటుందని మానవత సంస్థ రాష్ట్ర విస్తరణ అభివృద్ధి కమిటీ కన్వీనర్ సాగిరాజు జానకి రామరాజు అన్నారు. అధ్యక్షునిగా వేగేశ్న రంగరాజు, కార్యదర్శి గంజి రవికుమార్, కోశాధికారి పివివిఎన్ ప్రసాద్‌లు ఏకగ్రీవంగా నియమితులయ్యారు. శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
విలేకరులు కావలెను
మీరు జర్నలిస్టు కాదలచుకున్నారా?
మీకు సామాజిక స్పృహ ఉన్నదా?
విన్నదీ కన్నదీ పది మందితో పంచుకుందామనుకుంటున్నారా?
ప్రజాశక్తి దినపత్రికలో పనిచేసేందుకు ఈ క్రింది కేంద్రాల్లో ఆసక్తి గల విలేకరులు కావలెను
అర్హత : ఇంటర్ ఉత్తీర్ణత, జర్నలిజంపై ఆసక్తి, సమస్యలపై అవగాహన
-: విలేకరులు కావాల్సిన ప్రాంతాలు :-
నూజివీడు, జంగారెడ్డిగూడెం, కైకలూరు, తాడేపల్లిగూడెం, భీమవరం అర్బన్
రూరల్ కేంద్రాలు: దెందులూరు, పెదవేగి, విజయరాయి, ఏలూరు, పెదపాడు, నిడమర్రు, లింగపాలెం, వేలేరుపాడు, తాడేపల్లిగూడెం, పెంటపాడు, తణుకు, అత్తిలి, ఇరగవరం, నరసాపురం, భీమవరం, ఆకివీడు, మొగల్తూరు
ఇంటర్వ్యూ : తేది: 01-07-24 సోమవారం ఉదయం 9.30 గంటల నుండి
ఇంటర్వ్యూ జరుగు ప్రదేశం:
ప్రజాశక్తి కార్యాలయం, బొలుసువారివీధి, పవర్‌పేట, ఏలూరు
ఫోన్ నెం: 99493 66196, 89191 70815, 94900 99168, 94900 99190

బస్టాండ్‌లో మౌలిక సదుపాయాలు శూన్యం

దాత ఏర్పాటు చేసిన చలివేంద్రం ద్వారానే తాగునీరు
అధ్వానంగా మరుగుదొడ్లు
మౌలిక సదుపాయాల లేమితో కామవరపుకోట బస్టాండ్
నానావస్థలు పడుతున్న ప్రయాణికులు

బస్టాండ్ ఆవరణ..

ప్రజాశక్తి - కామవరపుకోట

మండలకేంద్రమైన కామ వరపుకోటలో ఉన్న ఆర్‌టిసి బస్టాండ్‌లో కనీస మౌలిక సదుపాయాలు లేక ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ద్వారకాతిరుమల, విజయవాడ, ఏలూరు, జంగారెడ్డిగూడెం, నరసాపురం, చింతలపూడి, తాడేపల్లిగూడెం, హైదరాబాద్ వంటి ముఖ్య ప్రాంతాలకు ఈ బస్టాండ్ మీదుగా నిత్యం సుమారు 40కి పైగా బస్సులు, 200 వందలకు పైగా ట్రిప్పుల్లో సుమారు ఆరువేల మందికిపైగా ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. కార్గో సౌకర్యం ద్వారా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు సరుకు ఎగుమతి, దిగుమతి సదుపాయం ద్వారా దూరప్రాంతాలకు వాణిజ్య రవాణా కూడా ఈ బస్టాండ్‌లో చేస్తు న్నారు. కామవరపుకోట మెట్ట ప్రాంతంలో ముఖ్యమైన ప్రాంతం కావడంతో నిత్యం వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు, వివిధ ప్రభుత్వ కార్యాలయ శాఖల్లో పని చేసే ఉద్యోగులు, పాఠశాల, కాలేజీకి వెళ్లే విద్యార్థులు, వ్యాపారులు ఇలా నిత్యం ఎంతో రద్దీగా ఉండే బస్టాండ్‌లో సదుపాయాలు లేకపోవడంతో వారందరూ పలు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రస్తుతం బస్టాండ్‌లో ఒక దాత ఏర్పాటు చేసిన చలివేంద్రం ద్వారా మాత్రమే తాగునీటి సదుపాయం ఉంది. ఈ చలివేంద్రం లేకపోతే ఈ బస్టాండ్‌లో తాగునీరు కూడా దొరకని పరిస్థితి నెలకొందని ప్రయాణికులు వాపోతున్నారు. ముఖ్యంగా బస్టాండ్‌కి వచ్చే బస్సులు సమయం ప్రకారం రావడంలేదని ప్రయాణికులు చెబుతున్నారు. వస్తే ఒకేసారి రెండు మూడు బస్సులు వస్తున్నాయని, లేకపోతే అరగంట, గంట వరకు ఒక బస్సు కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో అత్యవసరంగా ప్రయాణించాల్సిన పరిస్థితుల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్టాండ్ భవనం ప్రయాణికులు కూర్చునేందుకు సరిపోకపోవడంతో వృద్ధులు, వికలాంగులు, చిన్నారులతో ప్రయాణిస్తున్నవారు పలు అవస్థలు ఎదుర్కొంటున్నారు. బస్టాండ్‌లోని మరుగుదొడ్ల పరిస్థితి కూడా అధ్వానంగా ఉందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్టాండ్‌పై పాలకులు, అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని ప్రజలు, ప్రయాణికులు ముక్త కంఠంతో వేడుకొంటున్నారు.

అధ్వానంగా మరుగుదొడ్లు..

విధి నిర్వహణలో అంకిత భావం, పట్టుదల..

నేడు విస్తరణాధికారి షంషుద్దీన్‌కు సన్మానం



ప్రజాశక్తి - ఉంగుటూరు

విధి నిర్వహణలో అంకితభావం, పట్టుదల కలిగిన వ్యక్తి షంషుద్దీన్ అని మండల పంచాయతీ కార్యదర్శులు కొనియాడారు. మండల విస్తరణాధికారి(ఇఒపిఆర్‌డి - పిఆర్ అండ్ ఆర్‌డి) షేక్ షంషుద్దీన్ ఈనెలాఖరులో రిటైర్ అవుతున్న కారణంగా ఈనెల 29న నారాయణపురం లయన్స్ క్లబ్ ఆడిటోరియంలో వీడ్కోలు, అభినందన సన్మాన సభ నిర్వహిస్తున్నామని మండల పంచాయతీ కార్యదర్శుల అసోసియేషన్ వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన సేవలను వారు శుక్రవారం వెల్లడించారు. ఆయన 1988లో జూనియర్ అసిస్టెంటుగా నాచుగుంట పంచాయతీ కార్యాలయంలో తొలిసారిగా ఉద్యోగంలో చేరారన్నారు. విధి నిర్వహణలో అంకిత భావంతో ఉంటూ ఉన్నతాధికారుల మన్ననలు పొందుతూ అంచలంచెలుగా ఉద్యోగోన్నతులు పొందారని తెలిపారు. ఉంగుటూరు, నారాయణపురం పంచాయతీల్లో కార్యదర్శిగా చాలా కాలం సేవలు అందించారన్నారు. అల్లంపురం, పిప్పర, కొయ్యల గూడెం, బయ్యన్నగూడెం, నల్లజర్లలో వివిధ హోదాల్లో విధులు నిర్వర్తించారు. ఆయన సర్వీసులో సగంపైగా ఉంగుటూరు మండలంలోనే పూర్తిచేశారు. నారాయణపురంలో నివాసం ఉంటూ మండల ప్రజలతో సన్నిహితంగా ఉంటూ సేవలందించేవారు.

షంషుద్దీన్ ప్రస్థానం..

1988లో జూనియర్ అసిస్టెంటుగా నాచుగుంట పంచాయతీ కార్యాలయంలో చేరారు. 1997లో ఉంగుటూరు జూనియర్ అసిస్టెంటు, 2005లో నారాయణపురం గ్రేడ్-2 సెక్రటరీ, 2012లో ఉద్యోగోన్నతిపై అల్లంపురం పంచాయతీలో గ్రేడ్-1 కార్యదర్శి, 2016లో పిప్పర కార్యదర్శి, 2020లో ఇఒపిఆర్‌డి ఉద్యోగోన్నతిపై నల్లజర్ల మండల పరిషత్ కార్యాలయంలో పనిచేశారు. అక్కడే ఇన్‌ఛార్జి ఎంపిడిఒగా సేవలందించారు. 2022 నుంచి నేటి వరకూ మండలంలో ఇఒపిఆర్‌డిగా పనిచేసి ఉద్యోగ విరమణ చేయనున్నారు. 2021 డిసెంబరు 15 నుంచి 2022 మార్చి 5 వరకూ ఏలూరు డివిజనల్ పంచాయతీ అధికారి(డిఎల్‌పిఒ-ఎఫ్‌ఎసిగా), 2022 ఏప్రిల్ నుంచి ఆగస్టు 11 వరకు నల్లజర్ల ఎంపి డిఒ(ఎఫ్‌ఎసి)గా విధు లు నిర్వహించి అందరి మన్ననలు పొందారని ఉంగుటూరు మండల పంచాయతీ కార్యదర్శులు వెల్లడించారు. ఈ సందర్భంగా నారాయణపురం లయన్స్ క్లబ్ ఆవరణలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు కార్యదర్శులు తెలిపారు.

అల్లూరి సీతారామరాజు జయంతిని జయప్రదం చేయాలి

డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకుల వెల్లడి

జంగారెడ్డిగూడెం టౌన్: స్వాతంత్ర పోరాట యోధులు, బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి భరతమాత బానిస విముక్తికై 27 సంవత్సరాలకే ప్రాణత్యాగం చేసిన అల్లూరి సీతారామరాజు 127వ జయంతిని జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జి.సూర్యకిరణ్ తెలిపారు. శుక్రవారం ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం మండల అధ్యక్షులు ఎన్.రాజేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జి.సూర్య కిరణ్ మాట్లాడుతూ అల్లూరి జయంతిని జిల్లాలోని యువతీ, యువకులు ఘనంగా నిర్వహించి నివాళులర్పించాలని తెలిపారు. ఆయన ఆశయసాధనకనుగుణంగా యువత పయనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ఎస్‌కె.మాబు సుభాని, మండల కార్యదర్శి ఎం.వెంకట్రాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు వినోద్, పి.పోతురాజు, ఎం.మంగరాజు పాల్గొన్నారు.

భూముల కంప్యూటరీకరణపై విచారణ చేయాలి : సిపిఎం

జీలుగుమిల్లి: మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో గత కొంతకాలంగా జరుగుతున్న భూముల కంప్యూటరీకరణపై పూర్తిస్థాయి విచారణ చేయాలని సిపిఎం మండల కార్యదర్శి తెల్లం దుర్గారావు డిమాండ్ చేశారు. శుక్రవారం జరిగిన సమావేశంలో పలు వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1/70 యాక్ట్ చట్టానికి విరుద్ధంగా రెవెన్యూ అధికారులు సరైన ఆధారాలు లేకపోయినా గిరిజనేతరులకు కంప్యూటరీకరణ చేస్తుండటం దారుణమని అన్నారు. గతంలో 30 ఏళ్లుగా గిరిజనుల సాగులో ఉన్న ఎల్‌టిఆర్, 1/70 యాక్ట్ భూములకు కంప్యూటరీకరణ చేయాలని కార్యాలయం చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా, వినతి పత్రాలు ఇచ్చినా అధికారులు పట్టించుకోలేదని మండిపడ్డారు. ఉన్నతాధికారులు దృష్టి సారించాలని తెలిపారు.

11 నుంచి డిఎస్‌సి అభ్యర్థులకు ఉచిత శిక్షణ

ఏలూరు సిటీ: బిసి, ఎస్‌సి, ఎస్‌టికి సంబంధించిన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని డిఎస్‌సి అభ్యర్థులకు వచ్చేనెల 11వ తేదీ నుంచి డిఎస్‌సి ఉచిత శిక్షణా తరగతులు ప్రారంభిస్తున్నట్లు జిల్లా బిసి సంక్షేమ అధికారిణి నాగరాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు బిసి స్టడీ సర్కిల్ కార్యాలయంలో వచ్చేనెల 8వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అభ్యర్థులు ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ, బిఇడి, టిటిసి, కుల ధృవీకరణ పత్రం, ఆధాయ ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డ్, బ్యాంక్ అక్కౌంట్ జిరాక్స్ కాపీలు, రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫొటోస్‌తో వచ్చి అభ్యర్థులు నేరుగా బిసి స్టడీ సర్కిల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవలెనని తెలిపారు. ఎంపిక కాబడిన అభ్యర్థులకు 60 రోజుల పాటు ఉచిత శిక్షణతో పాటు స్టయిపెండ్ ఒక్కొక్కరికి నెలకి రూ.1500 చొప్పున రెండు నెలలకి రూ.3 వేలు, బుక్స్ అలవెన్స్ రూ.1000 కూడా అభ్యర్థులకు ఇవ్వబడుతుందన్నారు. ఇతర వివరములకు బిసి స్టడీ సర్కిల్, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ మున్సిపల్ కార్పొరేషన్ ఇంగ్లీష్ మీడియం యుపి స్కూల్, వెన్నవల్లివారి పేట, ఏలూరు నందు, లేదా ఫోన్ నెంబర్లు 9912394799, 8341991001 ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు.


ఎంఎల్ఎను ఆశీర్వదిస్తున్న ఇఒ త్రినాథరావు

మద్దిపాటి వెంకట రాజును కలిసిన చిన్న వెంకన్న ఇఒ

ద్వారకా తిరుమల: గోపాలపురం నియోజకవర్గం ఎంఎల్ఎ మద్దిపాటి వెంకటరాజును శ్రీవెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం చిన తిరుపతి ఆలయ కార్యనిర్వాహణాధికారి వేండ్ర త్రినాథ రావు శుక్రవారం నల్లజర్ల ఆఫీస్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆశీర్వచనం అందజేశారు.

కలెక్టర్‌ను కలిసిన చిన వెంకన్న ఇఒ

ఏలూరు: జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి ని శుక్రవారం శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం ఇఒ వేండ్ర త్రినాథరావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని, శ్రీవారి శాలువాని అందించి అభినందనలు తెలిపారు. శ్రీవారిని దర్శించుకోవడానికి రావాల్సిందిగా కలెక్టర్‌ను కోరారు.

కలెక్టర్‌తో ఇఒ త్రినాథరావు

టెరజ్జ రెస్టారెంట్ ప్రారంభం

రెస్టారెంట్‌ను ప్రారంభిస్తున్న గంటా పద్మశ్రీ, ఎస్ఎంఆర్ పెదబాబు

ఏలూరు సిటీ: ఏలూరులోని జెడ్‌పి ఆఫీస్ ఎదురుగా టెరజ్జ రెస్టారెంట్‌ను శుక్రవారం నూతనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెడ్‌పి ఛైర్మన్ గంటా పద్మశ్రీ, నగర మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు హాజరయ్యారు. ముందుగా గంటా పద్మశ్రీ, ఎస్ఎంఆర్ పెద్దబాబు రిబ్బన్ కట్ చేసి రెస్టారెంట్‌ను ఓపెన్ చేశారు. అనంతరం కేక్ కటింగ్ చేసి రెస్టారెంట్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రియాజ్ మాట్లాడుతూ రాజారావు, మౌలాలి భాగస్వామ్యంగా ఈ రెస్టారెంట్‌ను ఏర్పాటు చేయడం సంతోషకరమైన విషయం అన్నారు. ఈ రెస్టారెంట్‌ను ఆహార ప్రియుల కోసం మంచి రుచులతో, మంచి ఇంటీరియర్‌తో ఆహ్లాదకరంగా ఏర్పాటు చేశారని చెప్పారు. తెనంతరం రెస్టారెంట్‌ను ప్రారంభించిన రాజారావు, మౌలాలికి శుభాకాంక్షలు తెలియజేశారు.

'రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి'

ఏలూరు : ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆమె ఆకస్మిక తనిఖీ చేసి, పలు వైద్య విభాగాలను పరిశీలించారు.

ప్రకటన
మహారాజశ్రీ 7వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, ఏలూరు
E.A. 8/2024, E.P. 5/2019
in O.S. 47/2018
బిట్వీన్:
మల్లిడి సునీల్‌రెడ్డి -డిక్రీ హోల్డర్
మరియు
కలిమెల కిషోర్‌బాబు -జడ్జిమెంటు డెటార్
పై నెంబరు E.P. లో కోర్టు వారు నిర్ణయించిన ప్రారంభ ధరను తగ్గించమని కోరుచూ పిటీషను దాఖలు చేసినారు. సదరు పిటీషను ది. 10-7-2024వ తేదీన 1వ రెస్పాండెంటు హాజరు నిమిత్తం వాయిదా వేసినారు. కావున 1వ రెస్పాండెంటు అయిన కలిమెల కిషోర్‌బాబు పై కోర్టు వారి ఎదుట ది. 10-7-2024వ తేదీన ఉదయం 10.30 గంటలకు హాజరు కావలెను. లేని ఎడల రెస్పాండెంటు పరోక్షంలో సదరు పిటీషను తీర్మానించబడును.
షెడ్యూలు: ఏలూరు జిల్లా, ఏలూరు టౌన్, పోస్టల్ కాలనీలోని గోవిందరాజపురం, హౌసింగ్ కాలనీ, శ్రీ శ్రీనివాసా కోఆపరేటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ లేఅవుట్ నెం. 33/73 లోని ప్లాట్ నెం. 130 in R.S. No. 119/2 లో 348-0-0 చ॥గ॥ల స్థలం, అందులో గల ఆర్.సి.సి. బిల్డింగుకు హద్దులు.
తూర్పు: ఫిషరీస్ డిపార్టుమెంటు వారి స్థలం. దక్షిణం: ప్లాటు నెం. 129. ఉత్తరం: రోడ్డు. పడమర: రోడ్డు.
బి.గౌరీశంకర్
శ్రీమతి ఎ.శోభారాణి
ఏలూరు ఎ.వి.ఎస్.సూర్యారావు
ది.28-6-24 అడ్వకేట్స్, ఏలూరు

In the Court of the IVth Addl. Junior Civil Judge, Eluru (Excise Court)
O.S. No. 182/2022
Between:
Devarapalli Satyanarayana ...Plaintiff
AND
Gudavalli Vijaya Lakshmi, W/o. late Gudavalli Satya Subrahmanyeswara Anand Kumar, Hindu, Male, aged 66 years, Properties D.No. 28-1-53/1, 8th Road, Santhi Nagar, Eluru, Eluru District. ...Defendant
కోర్టు ప్రకటన
పై నెంబరు గల దావాలో ప్రతివాదికి ఎన్నిసార్లు కోర్టు సమన్లు పంపిన పుచ్చుకోకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు సమన్లు అమలు నిమిత్తం పేపరు పబ్లికేషన్‌కు ఆర్డర్ వేసినారు. కావున పై వారికి ఏమయిన ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టు వారి ఎదుట ది. 31-7-2024వ తేదీ ఉదయం 10.30 ని॥లకు హాజరు కావలెను. లేనిచో మీ పరోక్షమున తీర్పు చెప్పబడును.
NEKKARAGANTI NARASIMHA RAO
Eluru Advocate, Eluru
28-6-2024 Cell: 98481 18984

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, ఏలూరు
I.A. No. 428/223
FDIA No. 1945/2008
O.S. No. 7/1993
బిట్వీన్:
కొసరాజు వీర వెంకట వరప్రసాద్ -పిటీషనర్/వాది
మరియు
కొసరాజు వెంకట నారాయణ (died) వగయిరాలు -రెస్పాండెంట్లు
పిటీషనరు/వాది దాఖలు చేసిన పబ్లికేషన్
పై నంబరు గల పిటీషన్‌లో 9వ రెస్పాండెంటు మందలపు హరిత, D/o. లేటు పెద సుబ్బయ్య, ఫ్లాటు నెం. 20, శ్రేయ అపార్ట్‌మెంటు, కె.కె. టవర్స్, సత్రంపాడు, ఏలూరు, ఏలూరు జిల్లా వారికి ది. 09-7-2024 తేది ఉదయం 10.30 ని॥లకు పై కోర్టులో స్వయంగా గాని లేదా ప్లీడరు గారి ద్వారా గాని హాజరయి తమ ఆక్షేపణలు తెలియపర్చుకొనవచ్చును. లేని ఎడల సదరు పిటీషన్ ఏకపక్షముగా తీర్మానం చేయుదురని యిందుమూలముగా తెలియచేయడమైనది.
ఆవుల జగన్మోహనరావు
పుప్పాల రామకృష్ణ
అడ్వకేట్స్, శ్రీరామ నివాస్
ఏలూరు అశోక్‌నగర్, ఏలూరు
ది.28-6-2024 ఏలూరు జిల్లా

పత్రికా ప్రకటన
మహారాజశ్రీ భీమవరం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
O.S. No. 430/2023
వాది: మాన్యం నాగేశ్వరరావు
AND
ప్రతివాదులు:
మానేపల్లి వెంకట సుబ్రహ్మణ్యం వగైరా
ఒకటవ ప్రతివాది: మానేపల్లి వెంకట సుబ్రహ్మణ్యం, S/o. వెంకటేశ్వరరావు, డో.నెం. 5-95, రామాలయం వీధి, SRP అగ్రహారం, కలిదిండి, కలిదిండి మండలం, ఏలూరు జిల్లా.
రెండవ ప్రతివాది: మానేపల్లి సుబ్బలక్ష్మి, W/o. వెంకట సుబ్రహ్మణ్యం, డో.నెం. 5-95, రామాలయం వీధి, SRP అగ్రహారం, కలిదిండి, కలిదిండి మండలం, ఏలూరు జిల్లా.
పై నెంబరు దావా నందు మీ యొక్క హాజరు నిమిత్తము సమన్లు మీ అడ్రసుకు అనేక పర్యాయములు కోర్టు ద్వారాను, రిజిష్టర్ పోస్ట్ ద్వారాను పంపించినను వాటిని మీరు అందుకొని వుండుట లేదు. అందువలన మీరు ది. 19-07-2024 సం॥రం తేదీన ఉదయం 10 గంటల 30 నిమిషములకు స్వయముగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరై పై కోర్టు వారి ఎదుట మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. అట్లు హాజరు కానిచో మీ పరోక్షములో సదరు దావా తీర్మానించబడునని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.
కె.వి.రమేష్
భీమవరం వాది తరపు న్యాయవాది
28-06-2024 భీమవరం

మహారాజశ్రీ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, నర్సాపురం
ఓ.ఎస్. నెం. 126/2022
మధ్య:
పమ్మి (బయ్యే) రోజి -వాది
మరియు
కాటం ఝాన్సీ లక్ష్మీబాయి అండ్ అదర్స్ -ప్రతివాదులు
ప్రతివాది నెంబర్-4: గొల్లమందల హేమ, W/o. జగదీష్, హిందూ, వయస్సు 31 సం॥లు, C/o. పమ్మి చిట్టి, రాపాకపేట, దిగమర్రు గ్రామం, పాలకొల్లు మండలం, పాలకొల్లు జూనియర్ సివిల్ కోర్టు వారు ఇలాకా, పశ్చిమగోదావరి జిల్లా.
ప్రతివాది నెంబర్-6: పమ్మి ప్రవీణ్‌కుమార్, S/o. లేటు వెంకట్రావు, హిందూ, వయస్సు 26 సం॥లు, C/o. పమ్మి చిట్టి, రాపాకపేట, దిగమర్రు గ్రామం, పాలకొల్లు మండలం, పాలకొల్లు జూనియర్ సివిల్ కోర్టు వారు ఇలాకా, పశ్చిమగోదావరి జిల్లా.
దావా సమన్లు
పై నెంబరు దావా నందు శ్రీ కోర్టు వారు మీకు ఎన్నిసార్లు దావా సమనులు పంపించినను మీరు ఉద్దేశపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున మీకు సమను అమలు నిమిత్తం శ్రీ కోర్టు వారు పేపర్ ప్రకటన ద్వారా ది. 19-07-2024వ తేదీకి మీ హాజరు నిమిత్తం పై కోర్టు నందు వాయిదా వేసినారు. కావున సదరు వాయిదాకు మీరు స్వయంగా గాని, వకీల్ ద్వారా గాని పై కోర్టులో పై తేదీన ఉదయం 10 గంటల 30 నిమిషాలకు హాజరై మీ యొక్క ఆక్షేపణలు కోర్టు వారికి తెలియపరచవలెను. లేని యెడల మీ పరోక్షమున దావా విచారించబడును.
అడబాల త్రినాధ ప్రభాకరరావు
అడ్వకేట్, డోర్ నెం.11-3/3
అగ్రహారం వీధి, కొత్తపేట గ్రామము
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
28-6-24 సెల్: 9494429922

పాస్‌పోర్టు పోయినది
పశ్చిమగోదావరి జిల్లా, నరసాపురం మండలం, వేములదీవి తూర్పు గ్రామ కాపురస్తురాలు పొన్నమండ మేరీ, W/o. శ్రీను అను నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్టు పోయినది. వేములదీవి నుండి నరసాపురం జిరాక్స్ నిమిత్తం ఆటోలో వెళుతుండగా మార్గ మధ్యలో పడిపోయినది. నా యొక్క పాస్‌పోర్టు నెంబర్ P9552230. ఎవరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రసల్‌కు తెలియజేయగలరు.
అడ్రస్: పొన్నమండ మేరీ
W/o. శ్రీను, వేములదీవి తూర్పు
నరసాపురం మండలం, ప॥గో॥జిల్లా
సెల్: 9347393961

పాస్‌పోర్టు పోయినది
ప॥గో॥జిల్లా, పెనుగొండ మండలం సోమరాజుచెరువు గ్రామానికి చెందిన నున్నబోయిన దుర్గారావు, తండ్రి: సూర్యనారాయణ అను నేను నా యొక్క పాస్‌పోర్టు పోయినది. సోమరాజు చెరువు నుండి పెనుగొండ వస్తుండగా నా యొక్క పాస్‌పోర్టు పడిపోయినది. పాస్‌పోర్టు నెం. X5990035 గల పాస్‌పోర్టు ఎవరికైనా దొరికిన యెడల ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.
అడ్రస్: నున్నబోయిన దుర్గారావు
తండ్రి: సూర్యనారాయణ
హౌస్ నెం. 3-16, సోమరాజుచెరువు గ్రామం
పెనుగొండ మండలం, ప॥గో॥జిల్లా
పిన్: 534324, సెల్: 9652515582

పాస్‌పోర్టు పోయినది
ప.గో.జిల్లా, పాలకొల్లు పట్టణం డోరు నెం.26-3-1/1A నివాసి యర్రంశెట్టి అనూషా, W/o.సుభాష్ తెలుపునది ఏమనగా నేను ది.03-05-2024వ తేదీన మా అబ్బాయి (10 సం॥లు) ఒరిజినల్ పాస్‌పోర్టు జిరాక్స్ తీయు నిమిత్తం మా ఇంటి నుంచి మెయిన్ రోడ్‌కు మోటార్ సైకిల్‌పై వెళుతుండగా మా అబ్బాయి రతన్‌జీ పాస్‌పోర్టు దారిలో పడిపోయినది. రతన్‌జీ పాస్‌పోర్ట్‌ను ది.13-06-2019వ తేదీన T2649027 గా వైజాగ్‌లో పొందియున్నాడు. నేను ఎంత వెతికినా పాస్‌పోర్టు దొరకలేదు. కాబట్టి ఎవరికైనా దొరికిన నాకు అందజేయవలసినదిగా కోరి ప్రార్థించుచున్నాను. సెల్.7396337393

దస్తావేజులు పోయినవి
ప.గో.జిల్లా పాలకొల్లు పట్టణంకు చెందిన గుణ్ణం అమ్మామణి తెలియజేయునది ఏమనగా ది 15-6-2024న మా ఇంటి ఒరిజినల్ దస్తావేజులు డూప్లికేట్ తీయించుటకు మా ఇంటి నుంచి పాలకొల్లు మెయిన్ సెంటర్ కు వెళుతుండగా దారిలో పడిపోయినవి. ఎంత వెతికినా దారిలో దొరకలేదు.నా ఒరిజినల్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెంబర్ 4859/1985.. ఎవరికైనా దొరికిన నాకు అందజేయగలరు.
గుణ్ణం అమ్మామణి, W/o.వెంకటేశ్వరరావు, డోర్ నెంబర్ 28-2-8/2 , సుబ్బారాయుడు గుడి దగ్గర, పాలకొల్లు. సెల్ : 9396623339

బహిరంగ ప్రకటన
మహారాజశ్రీ తాడేపల్లిగూడెం అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో
ఓ ఎస్ నెంబర్ 224 ఆఫ్ 2023
బిట్వీన్
మేడిచర్ల వెంకట రామారావు ...వాది
మరియు
బండి అమ్మాజీ ...ప్రతివాది
తాడేపల్లిగూడెం కోర్టులో ప్రతివాది అయిన బండి అమ్మాజీ పై దావా దాఖలు చేసి రావలసిన సొమ్ము నిమిత్తం దాఖలు చేయగా బండి అమ్మాజీ గారు తణుకులో లేబర్ ఆఫీసు నందు ఉద్యోగం చేయుచు ఉండి ఎన్ని పర్యాయములు దావా సమనులు పంపించిన తీసుకొనకుండా తప్పించుకొనుచున్నందున దావా సమనులు అమలు నిమిత్తము ఈ పబ్లికేషన్ ద్వారా ప్రతివాదికి సమనులు అమలు చేయమని శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చినందున ఈ ప్రకటన రీత్యా దావాసమనులు అమలు నిమిత్తం ప్రకటన వేయడమైనది. ఈ దావా ది 29 ఆగస్టు 2024 కువాయిదా ఉన్నది. పై కోర్టులో పై తేదీన ఉదయం 10:30 లగాయితూ హాజరై మీయొక్క అభ్యంతరము తెలుపుకొనవలసి ఉన్నది. లేనియెడల దావా మీ పరోక్షమున తీర్మానము చేయబడును.
ముత్తా రామారావు,
అడ్వకేట్, సుబ్బారావు పేట,
తాడేపల్లిగూడెం తాడేపల్లిగూడెం.
తేది.27.6.2024 సెల్.9441171612